

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 1 మే 2025 పేజీలు 8


- రైతుల భూ సమస్యలను రెవెన్యూ అధికారులు న్యాయంగా పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కొల్లాపూర్ నియోజక వర్గంలో ను కోడేరు మండల కేంద్ర%శీ%లోప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ గోడౌన్‌లో, కొల్లాపూర్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ధరణి ద్వారా పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి అర్.ఓ.అర్ చట్టం 2025 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున అమలులోకి తీసుకు వచ్చినట్లు అన్నారు. భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగ పడుతుందని రైతులకు తమ భూముల విషయంలో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా జవాబు దారిత నాన్ని పెంచేందుకు భూ భారతి చట్టం చేపట్టడం జరిగిందని తెలిపారు. ధరణిలో ప్రజల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025 తీసుకురావడం జరిగింద న్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. ధరణితో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని, వివరించారు . భూభారతి చట్టం అమలు లోకి రాకముందు ఎన్నో రకాల భూ సమస్యలతో రైతులు,సామాన్య ప్రజలు ఇబ్బంది ఎదురుకొన్నారని తెలిపారు.భూమి హక్కు అనేది గౌరవం,అత్మ విశ్వాసం, ధైర్యం అని అన్నారు.భూమి కొనుగోలు చేసిన పట్టాదారు రికార్డు లో నమోదు కాక పోవడం కారణంగా రైతుకు బంధు,రైతు భరోసా రాలేదని తెలిపారు. సాగు చేసుకునే రైతు పేరు కాకుండా ధరణిలో ఉన్న వారే యజమాను లుగా వ్యవహరిస్తున్నారు. దాన్ని ఆసరా చేసుకుని తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలం టే మళ్ళీ డబ్బులు డిమాం డ్ చేస్తున్నారని తెలిపారు.భూ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాక ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.భూ రికార్డులను సవరణ

మిగతా 2లో



# బాల్యవివాహాలు అనర్థానికి దారి

## - మక్తల్ బస్టాండ్‌లో ప్రజలకు చైతన్య కార్యక్రమం - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రజలను చైతన్య పరిచేందుకు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై బాల్య వివాహాలపై, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ప్రజాప్రతినిధిని అయినప్పటికీ బాల్యవివాహా లను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించను. ఎవరైనా ఫోన్ చేసి సహాయం అడిగినా, నేను నేరానికి తోడ్పాటుగా ఉండను. పిల్లలకు పెళ్లిళ్లు చేస్తూ, చట్టాన్ని అతిక్రమించే వారికి నేను అండగా ఉండను. అధికారుల పని అధికారులే చేసుకోవాలి అని స్పష్టంగా చెప్పారు. అలాగే లీగల్అడ్వకేట్ కవిత మాట్లాడుతూ.. చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికలు తమ బాల్యాన్ని కోల్పోయి శారీరకంగా, మానసికంగా హింసకు గురవుతారని వివరించారు. చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్ట్ %-% 2006 ప్రకారం:18 సంవత్సరాలకు లోపు అమ్మాయిని,21 సంవత్సరాలకులోపు

మిగతా 2లో

# విశ్వకర్మ బసవేశ్వరుడు ఆదర్శ ప్రాయుడు

## - ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రమను మించిన సౌందర్యం లేదు... కులమతాలు లేవు మనుషులందరూ ఒక్కటే అని చాటి చెప్పిన విశ్వకర్మ బసవేశ్వరుడు ఆదరప్రాయుడని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ 12వ శతాబ్దానికి చిందిన బసవేశ్వరుడు మానవులంతా ఒక్కటే అని కుల మతాలు లేవని ప్రగాఢంగా నమ్మి ప్రజలను అవగాహన కల్పించారని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ బసవేశ్వరుడు శ్రమకు మించిన సౌందర్యం లేదని, ఏ పని చేసిన నిష్టతో అంకిత భావంతో పనిచేయాలని బోధించిన బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.సి.డి.బి అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ,ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.




## బాల్యవివాహాలు అనర్థానికి దారి

(మొదటిపేజీ తరువాయి)

అబ్బాయిని వివాహం చేయడం చట్టవిరుద్ధం. ఈ యాక్ట్ లోపల సెక్షన్స్ 9, 10, 11 ప్రకారం వివాహం చేసేవారే కాకుండా, పెద్దలు, తల్లిదండ్రులు, పూజారులు, సంబంధిత వ్యక్తులు అందరూ శిక్షార్హులవుతారు. ఈకార్యక్రమం ప్రజలకు చట్టం పై స్పష్టత కలిగిస్తూ, బాల్యవివాహాల నివారణకు ఒక చక్కటి సందేశంగా నిలిచింది. ముఖ్యంగా ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ప్రజల్లో అవగాహన పెరిగేలా చేసింది అని అన్నారు. సిడిపిఓ సరోజినీ, డిప్యూటీ ఎమ్మార్వో ,చైల్డ్ లైన్ ప్రతినిధులు విద్యారాణి విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, అశోక్‌గౌడ్, ఎస్సైటు ఆచారి, ప్రజాప్రతినిధులు, డిపోమేనేజర్, సహజీవన సమాజం నుండి ప్రజలు పాల్గొన్నారు.

## హై కోర్టు జడ్జిని కలిసిన పేట బార్ సభ్యులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** హై కోర్టు పోర్ట్ పోలియో జడ్జి మధుసూదన్ రావును బుధవారం నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, జాయింట్ సెక్రటరీ అమిరొద్దిన్ కలిసి వేసవి విందుకు ఆహ్వానించారు. అలాగే నారాయణపేట కోర్టులో ఎస్సీ, ఎస్టీ, వినియోగదారుల, ఇడిజే కోర్టులు రావాల్సి ఉందని వాటిని ఏర్పాటు చేయాలని కోరారు.అందుకు మధుసూదన్ రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రవేట్ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో దీటుగా 100% ఉత్తీర్ణత సాధించాయి. కేకే రెడ్డి పాఠశాల విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారు. , కేజీబీపీ తెలకపల్లి పాఠశాలలో అందరూ ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని కేకే రెడ్డి పాఠశాలలో మండల టాపర్ సిహెచ్ సిరి 5 76జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో దీపిక 5 72 రెండో మార్కులు సాధించారు

## సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేపటినుండి సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ మురళీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది ఈ యొక్క సమ్మర్ క్యాంపులో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థుల నైపుణ్యతను మరింత మెరుగుపరచడం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులు వివిధ రకాల కలలలో పాల్గొనవచ్చు అని డాన్స్ కరాటే ఆటల పోటీలు వంటివి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వ్యవసాయ మోటార్లను దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులను రిమాండ్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకలి పల్లి శివారులో వ్యవసాయ మోటార్లను దొంగతనానికి పాల్పడిన గోపాల్పేటకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన లంక లక్ష్మారెడ్డి వ్యవసాయ పొలంలో ఉన్న మోటార్ను ఈ నెల 27వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా బుధవారం రోజు వాహనాలను తనిఖీ చేస్తుండగా గోపాలపేటకు చెందిన మండల శివుడు మోటార్ ను తీసుకొని వెళుతుండగా పోలీసులు పట్టుకొని విచారించగా చాకలి పల్లి గ్రామానికి చెందిన రైతు తుది దొంగతనం చేసావని ఒప్పుకోవడం జరిగింది అదేవిధంగా గ్రామానికి చెందిన పోతుల కృష్ణారెడ్డి పొలం దగ్గర ఫిబ్రవరి నెలలో మండల జనార్ధన్ తో కలిసి దొంగతనం చేశా మని ఒప్పుకోవడంతో ఇద్దరిని ఆర్డర్ చేసి కోర్టులో హాజీపర్చగా రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# వనపర్తి జిల్లాలో రూ. 193 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

### - శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవితో కలిసి 193 కోట్ల అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 2259 చరపు గజాల్లో రూ. 8.50 కోట్లతో నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి గృహాన్ని, 1002 చదరపు గజాల స్థలములో రూ. 4.00 కోట్లతో నిర్మించిన ప్రిన్సిపాల్, సిబ్బంది క్వార్టర్ భవనాలకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సముదాయంలో రూ. 5.00 లక్షలతో ఏ విధంగా ఒక ఇల్లు నిర్మించవచ్చో ఇందిరమ్మ ప్రదర్శన ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. అక్కడే రేవల్లి, శ్రీరంగాపూర్, ఎదుల మండల తహసిల్దార్ కార్యాలయాల భవనాలకు శంఖుస్థాపన చేశారు. ఒక్కో కార్యాలయ భవనానికి రూ. 32 లక్షలకు అంచనా ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా ఎంపీలాడ్ నిధులు రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ భవనానికి శంఖుస్థాపన చేశారు. కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న పాత భావాన్ని రూ. 69 లక్షల ఖర్చుతో పునర్వ్యవస్థీకరణ చేసిన కళాశాల విద్యార్థుల బాలుర వసతి గృహాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లా ప్రజలు, పిల్లలు ఉదయం సాయంత్రం పూట ఆహ్లాదకరంగా గడపటానికి రూ . 55 లక్షల వ్యయంతో డా. బి.ఆర్. అంబేడ్కర్ (నల్ల చెరువు) చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రారంభోత్సవం చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కొరకు 200 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 175. యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేపట్టే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్మాణానికి రూ. 2 కోట్లు, విద్యార్థులకు వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ కోసం రూ.1 లక్ష రూపాయలు మొత్తం 193 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , గ్రంథాలయ చైర్మన్ యుగంధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల విద్యార్థుల చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రం లోని నిన్న దురదృష్ట వషాత్తు బొలెరో ప్రమాదం జరిగి విద్యార్థులు పరమపదించిన నేడు నర్సింగ్ కళాశాలలో విద్యార్థులు మల్లేశ్వరి, మనీషాశ్రీ మృతులు సంతాపం సభ సందర్భంగా చిత్ర పటానికి పూలువేసి , రెండు నిమిషాలు మౌనం పాటించి వారి నివాళులు అర్పించిన, వారి ఆత్మ శాంతి కలగాలని చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి. మాట్లాడుతూ. నర్సింగ్ కళాశాల విద్యార్థులైన మల్లేశ్వరి, మనిషా లకు ప్రమాదం జరిగి మృతి చెందిన వార్త విని చాల బాధపడ్డానని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరానని వారి లోటును కుటుంబంనికి పూరించలేమని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జరిగింది. మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థులు కళ్ళముందే విగత జీవులుగా చూడలేక పోయామని గద్గధ స్వారంతో అన్నారు. ప్రిన్సిపాల్, లెక్చరర్లు కంటతడి పెట్టడం చాల బాధగా ఉందని విద్యార్థులు తోటి విద్యార్థులను కోల్పోయామని చెప్పడం కష్టంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ డైరెక్టర్ రాధా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు అధికారులకు ధరణి చట్టం లో అధికారం లేదని అన్నారు . ధరణి ద్వారా నష్టపోయిన రైతులకు న్యాయం చేసేందుకు భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.పాస్ పుస్తకాల్లో సవరణలు నిర్దేశిత సమయంలోగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గతం లో ఇచ్చిన దరఖాస్తులను,సాధా బైనామా దరఖాస్తులను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిం పడతాయని తెలిపారు. నియోజక వర్గంలోనీ రైతులు తమ భూసమస్యల దరఖాస్తులను తహసిల్దార్ కార్యాలయాలలో సమర్పించిన అనంతరం రసీదులు పొంది తన యొక్క వాట్సాప్ నెంబర్ కు పంపాలని, ప్రతి రోజూ వచ్చిన దరఖాస్తులను ప్రింట్ తీసుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు మంత్రి తెలియజేశారు.భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలందరినీ గౌరవిస్తూ రెవెన్యూ అధికారులు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టాపాస్ పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సుకు, ఆర్‌డివో, తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్



నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్: జిల్లాలో ఎస్సీ బీసీ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ డిమాండ్ చేశారు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని ఏవో చంద్రశేఖర్‌కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ బీసీ సంక్షేమ శాఖ పరిధిలో వివిధ కార్యాలయాలలో డిప్టేషన్ పైన పనిచేస్తున్నారని వారికి గత ఐదు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ఇవ్వాలని కోరారు ఇచ్చే అరకొర వేతనం ప్రతి నెల అందకపోవడంతో అప్పుల పాలవుతున్నారని జీవించడమే ఇబ్బందిగా ఉన్నదని అన్నారు హాస్టల్లో పనిచేసే కార్మికులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా వెట్టి చాకిరి చేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని జాబ్ చార్ట్ ఆయా శాఖలలో అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ ఆంజనేయులు మధు తదితరులు పాల్గొన్నారు

## బసవేశ్వరుని మార్గం ఆచరణీయం



కోస్గి మేజర్ న్యూస్: ప్రజలందరూ సుభిక్షంగా ఉండేందుకు శైవ మార్గం శ్రేష్టమైనదిగా భావించి లోక కళ్యాణం కొరకు అనేక ప్రాంతాలు తిరిగి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన బసవేశ్వ రుడు గొప్ప మహనీయుడని కోస్గి పట్టణ వీరశైవ సమాజం అధ్యక్షుడు కేణం శశిధర్, మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ లు అన్నారు. బుధవారం మహాత్మ బసవేశ్వరుడి 892 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షాత్ పరమేశ్వరుడికి అనుచరుడుగా ఉంటూ దైవ మార్గాన్ని బోధిస్తూ దీనజనుల ఉద్ధరణ కోసం పాటుపడిన మహనీయుడు బసవేశ్వరుడు మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలలో బసవేశ్వరుడి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని, తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం బసవేశ్వరుడు జయంతిని అధికారికంగా నిర్వహించడం శుభసూచకమని అన్నారు. అనంతరం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం పట్టణ అక్కమహాదేవి మహిళా సంఘం, వీరశైవ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వరుడి వరకు ర్యాలీ నిర్వహించి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అంతకుముందు వన్నం వీరన్న దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీర శైవ సమాజం సభ్యులు మజ్జిగ సోమశేఖర్, మంచాల సిద్దయ్య, బంటారం విజయకుమార్, మల్లికార్జున్, నాగరాజు, వీర మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 3న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : గడ్డం తిప్పన్న

### - జాబ్ మేళా కరపత్రాలతో ప్రచారం చేపట్టిన భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 3వ తేదీన నారాయణపేట ఎస్.ఆర్.గార్డెన్ లో జరిగే మెగా జాబ్ మేళాను చదువుకొని ఖాళీగా ఉన్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న సూచించారు. మే 3వ తేదీన నారాయణపేటలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో జరగనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాలను బుధవారం నిరుద్యోగులకు, యువతీ యువకులకు గడ్డం తిప్పన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో నిరుద్యోగ సమస్య లేకుండా ప్రతిఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగాలను పొందాలని ఆయన సూచించారు. సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, నర్సింహనాయుడు, నందు, నరేష్ గౌడ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విత్తన, ఎరువు, పురుగుమందుల డీలర్లతో సమావేశం



అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్: జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆదేశాలతో వానకాలం(ఖరీఫ్) సీజన్‌కు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా, అచ్చంపేట డివిజన్ పరిధిలోని అన్ని విత్తన, ఎరువు, పురుగుమందుల డీలర్లతో కీలక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఖరీఫ్‌సీజన్‌కు అవసరమైన విత్తనాల సరఫరా, నాణ్యత, ధరలు, ఎరువుల అందుబాటు, రైతులకు అందించాల్సిన పంటపద్ధతుల సమాచార పంపిణీ, పురుగుమందుల వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చ జరిగింది అలాగే, డీలర్లు తమ వద్ద ఉన్న స్టాక్ వివరాలను స్టాక్ బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలి, స్టాక్ రిజిస్టర్లు నిబంధనలకు అనుగుణంగా నడపాలి. చట్టబద్ధంగా లైసెన్సులు కలిగి ఉండటం తప్పనిసరి అని అధికారులు తెలియజేశారు వీటిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు డీలర్లు రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్‌ను అందించాల్సిన బాధ్యతను గుర్తించాల్సిందిగా సూచించారు. అలాగే ప్రభుత్వ నియమాల మేరకు వ్యాపార నిర్వహణ జరగాలన్న దానిపై స్పష్టతనిచ్చారు ఈ సమావేశంలో డివిజన్ లోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు కే కృష్ణయ్య, కావేటి నరేష్, కే. రమేష్, జి మహేష్ రెడ్డి, జి అనిల్, సూరజ్. ప్రియదర్శిని డీలర్లు పాల్గొన్నారు రైతులకు సమయానుకూలంగా వ్యవసాయ ఇన్‌పుట్స్ అందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు

## రైతు పంటలకు నిబంధనల సంకెళ్లు : కేఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా




నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : నారాయణపేట జిల్లా సరిహద్దు ప్రాంతాలైన కర్ణాటక రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ నిబంధన పరంగా జిల్లాల్వార్ చెక్పోస్ట్ దగ్గర పౌర పరసరఫరాల శాఖ రెవెన్యూ శాఖ ఆదేశాలమేరకు పోలీసులు వాహనాలు ఆపివేయడం సమంజసం కాదని భారతీయ కిసాన్ సంఘ్ జోనల్ కార్యదర్శి వేంకోబా అన్నారు.నిబంధనల పేరుతో రైతుల పంటలకు సంకెళ్లు వేస్తున్నారని మండిపడ్డారు.కర్ణాటక దాన్యంతెలంగాన లోమ్ముకొరాదన్న నిబంధన సరికాదని అన్నారు. వ్యవసాయానికి భారతదేశ చట్టాలు రైతులు భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా అమ్ముకోనే విధానం ఉన్నదని రైతులు పండించిన పంటలకు నిబంధనలు సడలించి రైతులను ఇబ్బంది పాలు చేయొద్దని కోరారు.సందర్భంగా నారాయణపేట వ్యవసాయ మార్కెట్లో అమ్ముకునే వరి ధాన్యానికి సహకరించవలసిందిగా భారతీయ కిసాన్ సాంగ్ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. తెలంగాణ రైతులు కూడా కర్ణాటకకు ఎన్నో పంటలను పండించిన రైతులు తరలిస్తున్నారనీ వారు నిబంధనలు పెడితే మన తెలంగాణ రైతులకు కూడా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. నిబంధనలతో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కు అపారమైన నష్టం చేకూరే అవకాశము న్నదని అన్నారు. ఇకనైనా నిబంధనలు సడలించి కర్ణాటక నుండి వచ్చే దాన్యము రైతులను ఇబ్బంది పాలు చేయొద్దని కోరారు. పోలీసులు రైతులని దృష్టిలో ఉంచుకొని పై అధికారులను సంప్రదించి నిబంధనలు సడలించాలని అన్నారు. కోరుతున్నాము ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పౌరసరఫరాల శాఖ దృష్టిని సారించి నారాయణపేట మార్కెట్ కు వచ్చే ధాన్యాన్ని మార్కెట్లో అమ్ముకోవడానికి అనుమతి ఇవ్వాలనీ కోరారు. కర్ణాటక రైతులకు వరి ధాన్యం అమ్ముకోవడానికి సహకరించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప. మండల అధ్యక్షుడు శ్రీనివాస్ శాసనపల్లి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల ప్రతీక మేడే

### -సత్యనారాయణ రెడ్డి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు.




నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ : కార్మిక వర్గ అస్తిత్వానికై సాగిన విరోచిత పోరాటాలు త్యాగాలు, కార్మిక హక్కుల ప్రతీక మే డే అని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి)రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో రూపొందించిన మేడే ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం జరిపిన అశేష పోరాటాల ఫలితంగా భారతదేశంలో 44 కార్మిక చట్టాలు రూపొందించ బడ్డాయని అన్నారు. నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల కార్మిక వర్గంపై తీవ్రమైన ఆర్థిక, శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టాలు ఉన్న పదిమంది అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనాలు ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం అప్పుల పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. 139వ మే డే ఉత్సవాలను ప్రతి కార్మిక అడ్డాలలో ఎర్రజెండాలు ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎస్.సంతోష్,శాంత కుమారి,ఆస్పత్రి బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రభవతి, లక్ష్మి,సిబ్బంది ప్రవీణ్ సంపత్,యాదేశ్, వెంకట్ రాములు, మహేశ్వరి,చెన్నమ్మ, మహాదేవి, వన్నమ్మ,గోవర్ధన్, అఖిల్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన పోలీసు అధికారినీ ఘనంగా సన్మానం

### - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపిఎస్



గద్వాల మేజర్ న్యూస్: పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపిఎస్ అన్నారు. జిల్లాలో సుమారు 36 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి పదవి విరమణ పొందుతున్న ఉండవల్లి పోలీస్ స్టేషన్ ఏ. ఎస్సై సుబ్బారెడ్డి దంపతులను జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ చేయడం ఎంతో అభినందనీయం అని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే అందరి మన్ననలను పొందినారని అన్నారు. వారి సర్వీస్ కు సంబంధించిన రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని " పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని, పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి . ఎస్పీ మొగిలయ్య, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, ఆలంపూర్ సీఐ రవి బాబు, ఉండవల్లి ఎస్సై మహేశ్, డీసీ ఆర్బి ఎస్సై షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

## జగత్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి పుత్రికలు

### - వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు



**పెద్దవంండడి మేజర్ న్యూస్ :** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని జగత్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలు రాగా మొత్తానికి మొత్తంగా అందరూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ముంత తిరుపతయ్య కూతురు భువనేశ్వరి 543 మార్కులు. గౌనికాడి బాలరాజు యాదవ్ కూతురు పల్లవి 522 మార్కులు. నరసింహ కూతురు నందిని 504 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ రెడ్డి. సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

## పదిలో సత్తా చాటిన కార్తికేయ!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పదవ తరగతి వార్షిక పరీక్షలో కాకతీయ పాఠశాల చెందిన బుల్లెట్ సూరి కుమారుడు కేఎస్. కార్తికేయ కాకతీయ పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలో తన సత్తాను చాటుకున్నారు. ఏకంగా 566 మార్కుల జాబితాలోకి వెళ్ళాడు. దీనికి సహకారాన్ని అందించిన ప్రిన్సిపాల్ గారు మరియు ఉపాధ్యాయులు, మరియు ఇతరులు కార్తికేయను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## పదో తరగతి ఫలితాల్లో కృష్ణవేణి పాఠశాల ప్రభంజనం



**మక్తల్ మేజర్ న్యూస్ :** బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పట్టణ కేంద్రంలోనికృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 600 మార్కులకు గాను బి భావన 578, కె అనుష 574 మార్కులు సాధించారు. పదవ తరగతిలో 63 మంది విద్యార్థులకు గాను 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎంఎం షరీఫ్, సత్తర్, వాహిద్, తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్ గౌడ్, అధ్యాపక బృందం అభినందించారు.

## పదిలో 91 ఉత్తీర్ణత శాతం

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 2025 మార్చిలో జరిగిన పదవతరగతి పరీక్షల ఫలితాలు బుధవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతులమీదుగా విడుదల అయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎ. ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. జిల్లా వ్యాప్తంగా 12737 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 11706 మంది ఉత్తీర్ణులయ్యారనీ, ఉత్తీర్ణతాశాతం 91.91 అనీ వారు తెలియజేశారు.పరీక్షల ఫలితాల యొక్క మార్కుల రీ కౌంటింగ్ కొరకు రూ.500/- మరియు రీవెరిఫికేషన్ కొరకు రూ.1000/- చెల్లించి దరఖాస్తు చేసుకోవడానికి మే 15, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహింపబడతాయని తెలిపారు.వివరాలకు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని వారు తెలియజేసారు. జిల్లా యావత్తూ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి తగు సూచనలు, ఆదేశాలు ఇస్తూ, ప్రభుత్వశాఖలన్నిటినీ సమన్వయపరుస్తూ సహకరించిన జిల్లా కలెక్టర్ విజియేందిర బోయి కి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## సవారమ్మ దేవర ఉత్సవాల్లో పాల్గొన్న %చీనూూ% జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని మేకలసోంపల్లి గ్రామంలో బుధవారం సవారమ్మ అవ్వ దేవర ఉత్సవాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి లిజిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ దేవతలను దర్శించుకున్నారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఘనంగా శ్రీ మహాత్మ బసవేశ్వర 892,వ జయంతి వేడుకలను జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో బుధవారం నాగర్ కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని పేర్కొన్నారు. బసవేశ్వరుడు బోధించిన అభ్యుదయవాద సంప్రదాయమే నేడు లింగాయత్ ధర్మంగా మారిందన్నారు. 12వ శతాబ్దంలో జన్మించిన బసవేశ్వరుడు సమాజంలో కుల వ్యత్యాసాలను, లింగ వివక్షను, వర్ణభేదాలను వ్యతిరేకించిన గొప్ప సమానత్వవాది అని తెలిపారు. బసవేశ్వరుడు స్థాపించిన లింగాయత్ ధర్మం సామాజిక న్యాయం, సద్బుద్ధి, సేవాభావానికి నిలువెత్తు ఉదాహరణ అని పేర్కొన్నారు. బసవన్నను బసవుడు, విశ్వగురు అని పిలవడం అంతే గౌరవంతో కూడిన విషయం అని ఎమ్మెల్యే వివరించారు. కర్ణాటకలోని భాగేవాడే బసవేశ్వరుని జన్మస్థలమని, ఐదు రూపాయల నాణెంపై ఆయన చిత్రాన్ని ముద్రించడం ద్వారా బసవేశ్వరుని ప్రాశస్త్యాన్ని తెలియజేస్తుందన్నారు. సమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిని బసవేశ్వరుడు చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరారు. మహాత్మ బసవేశ్వరుని జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు జెమినీ సురేష్ అధ్యక్షులు కెంచే గిరిజా శంకర్ ప్రధాన కార్యదర్శి కెంచే రాజేష్ కుమార్ కోశాధికారి రాజశేఖర్ సంఘ సభ్యులు నాగ రవిశంకర్, శివశంకర్,శెట్టి రాజేష్, మల్లికార్జున్, ఆకుల సాంబయ్య, శెట్టి శేఖర్, గంగాధర్, రాజ్ కుమార్, సూరజ్, కవిత, మంజుల మరియు వీరశైవ లింగాయతులు, ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులు : మండలంలో ఆరుకి ఆరు పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత



**లింగాల మేజర్ న్యూస్:** పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరుచుతూ అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మండలంలోని ఆరు పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈసారి గ్రేడింగ్ విధానానికి స్వస్తిపలుకుతూ విద్యాశాఖ విద్యార్థుల మార్పులను వెల్లడించారు. బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల అంబటిపల్లి విద్యార్థి సత్తా చాటుతూ 600 మార్కుల గాను 559 మార్కులను సాధించి మండల టాపర్ గా నిలిచాడు. అదేవిధంగా ఇదే పాఠశాల చెందిన సిహెచ్ విజయ్ కుమార్ తన ప్రావీణ్యం కనబరుచుతూ 549 మార్కులు సాధించి మండల రెండవ స్థానంలో పొందాడు. పాఠశాలల వారీగా మొదటి రెండు స్థానాలు నిలిచిన విద్యార్థులు లింగాలలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి అరుణ్ 545, మహేష్ 542, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల విద్యార్థి శివ 542, స్వధన్ సింగ్ రాథోడ్ 527, లింగాల కేజీబీవీ విద్యార్థిని గాయత్రి 535, లత శ్రీ 517, జడ్పీహెచ్ఎస్ అంబటిపల్లి విద్యార్థి కరణ్ తేజ 522, ధనుష్ 517, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లింగాల విద్యార్థిని లక్ష్మి 518 సౌమ్య 504 మార్కులను సాధించారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అభినందించారు. మెరుగైన పడితాలు ఫలితాలు సాధించడం పట్ల అంబటి పల్లి హైస్కూలు జిహెచ్ఎం జ్యోతి రాణి, టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ శ్రీను, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ హెచ్ఎం రజిత, జడ్పిహెచ్ఎస్ లింగాల ఇన్చార్జి హెచ్ఎం కొండయ్య, కేజీబీవీ ఎస్ఓ శారద, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంగమ్మ ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు రావడం పై హర్షం

### - శ్రీశైలం నిర్వాసితులకు అండగా ఉంటా

### -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహిత ధారాసింగ్



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** మండలంలోని బెక్కం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యా సంస్థల అధినేత ధారాసింగ్ వివిధ రంగాలలో సేవలందించినందుకుగాను మరియు గ్రామీణ ప్రాంతాలలో సేవలందించనందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు రావడంపై శ్రీశైలం నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మండలంలోని బెక్కం గ్రామంలో ఆయన స్వగృహం వద్ద శ్రీశైలం నిర్వాసితులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం నిర్వాసితుల సమస్య 45 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వంలు పట్టించుకోవటం లేదని నిర్వాసితుల తరుపున ధారాసింగ్ ఈ సమస్యపై అలుపెరుగని పోరాటం చేస్తూ కేంద్ర మంత్రులను దృష్టికి తీసుకు వెళ్లడం అభినందనీయమన్నారు. అదేవిధంగా నిర్వాసితుల సమస్యపై హైకోర్టులో న్యాయపోరాటం చేశారని 67 గ్రామాలకు న్యాయం చేయాలని అందరికీ ఉద్యోగ అవకాశాలు మరియు గ్రామ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నందున ఆయనకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవార్డు గ్రహిత ధరసింగ్ మాట్లాడుతూ శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వారికీ అండగా ఉంటానని ప్రభుత్వం దీనిపై స్పందించకపోతే సెక్రటేరియట్ దగ్గర ధర్నా చేపడుతమన్నారు. కార్యక్రమంలో దాగోజీ, నారాయణ రెడ్డి, రంగస్వామి, విష్ణు సాగర్,సాయి ప్రణీత్ గౌడ్, గోపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థికి చిరు సన్మానం



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన కావాలి గోపాల్ నాయుడు కుమార్తె అయిన కావాలి నేహా ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 981 మార్కులు సాధించడంతో ఆమెను బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత ధారాసింగ్ బుధవారం నాడు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ కార్పొరేట్ కళాశాల కే పోటీగా రాష్ట్రస్థాయిలో 981 మార్కులు తెచ్చుకోవడం సాధారణమైన విషయం కాదన్నారు. ఈ ప్రాంతానికి పేరు తీసుకొచ్చిన విద్యార్థికి అన్ని విధాలుగా తన సహకారం ఉంటుందని ఉన్నత చదువుల కోసం తన సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థిని శాలువాతో సన్మానం చేసి తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, సాయి ప్రణీత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా 100% ఉత్తీర్ణత సాధించాయి. జెడ్ పి హెచ్ ఎస్ ఉప్పునుంతల, కంసాన్పల్లి, వెల్టూరు, పెనిమిల్లి పాఠశాల విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల వెల్టూరు, కేజీబీపీ ఉప్పునుంతల అందరూ ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి తేజశ్రీ 576 మార్కులు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల చెందిన విద్యార్థి మరియు జోష్ణ 569, నందిని 563, ప్రశాంతి 561, పావని 559, అనూష 550 అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందాలని ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## పదిలో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





**మద్దూరు మేజర్ న్యూస్:** బుధవారం వెలువడిన పదవ తరగతి వార్షిక పరీక్షలో ఉమ్మడి మద్దూరు మండలం నిడ్జింత గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం పదవ తరగతి వార్షిక పరీక్షలో తన సత్తాను చాటుకున్నారు. ఏకంగా 504 మార్కుల నుంచి 535 మార్కుల వరకు 9 మంది విద్యార్థి విద్యార్థినిలు ప్రతిభ చాటారు. విద్యా బోధించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థినీలు. కల్వకుర్తి మండలం 94 శాతం ఉత్తీర్ణత





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. కల్వకుర్తి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీలు ఫలితాల్లో తమ సత్తా చాటారు. 483 మంది విద్యార్థులకు గాను 456 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శంకర్ నాయక్ తెలిపారు. మండలంలోని మార్చాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని శిరీష 546 మార్కులతో ప్రథమ స్థానం, పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని నందిని 544 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ వెల్లడించారు, కల్వకుర్తి మండలంలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల టాపర్స్ గా నిలిచిన విద్యార్థినీలను ఎంఈఓ శంకర్ నాయక్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పది విద్యార్థుల ఉత్తమ ప్రతిభ





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని చౌదర్పల్లి సమీపంలో ఉన్న కాకతీయ పాఠశాల. విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాయిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల చదువుతున్న డి చంద్రశేఖర్ పదవ తరగతి ఫలితాల్లో.571 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడని, హరీష 566.మార్కులను సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడంతో 100% ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు: మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండల కేంద్రంలో బుదవారము , కాంగ్రెస్ నాయకులు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించారు. కొండాపురం వెంకట్రాం రెడ్డి 60,000 కొండయ్య 100000 రూపాయల చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అనిత చెన్నయ్య,,పార్థివ గౌడ్ నీలా రెడ్డి, తిరుమలయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి బసవేశ్వరుని బోధనలు ఆదర్శప్రాయమైనవి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నేటి తరానికి బసవేశ్వరుని బోధనలు ఆదర్శప్రాయమైనవి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బసవేశ్వరుని జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో గల బసవేశ్వరుని విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తుల జీవితాలను సమాజ గమనాన్ని ప్రభావితం చేసే విధంగా బసవేశ్వరుడు తన స్వంత ఒరవడిలో కొత్త ధర్మాన్ని సృష్టించారని, అదే లింగాయత్ ధర్మమని, అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను బసవేశ్వరుడు తీవ్రంగా ఖండించారన్నారు. పూర్వం స్త్రీలకు, అనగారిన వర్గాలకు ధార్మిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు ఉండేవి కావని, బసవేశ్వరుని ఆగమనంతో అందరూ అన్ని బంధాల నుండి విముక్తి పొందారన్నారు. వర్గ, వర్ణ, లింగ భేదాలను తెంచి ఒక నూతన సమ సమాజాన్ని ఆయన స్థాపించారని, సమాజ నిర్మాణంలో ఆయన దార్శనికత నాయకత్వం ఇన్ని శతాబ్దాల తర్వాత కూడ స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. బసవేశ్వరుడు సమ సమాజ స్థాపనకై దేవుడినే భక్తుడి వద్దకు తీసుకు రావడానికి ఇష్టలింగాన్ని కనిపెట్టారని, పరమ శివునికి ప్రతిరూపమైన ఇష్ట లింగాన్ని చేతికిచ్చి గుడి సంస్కృతిని, కుల వ్యవస్థను అంతమొందించారని అన్నారు. అగ్రవర్ణాల వారు నిమ్న జాతుల వారిని , అనగారిన వర్గాల వారిని గుడిలోనికి రానివ్వనపుడు ఆ గుడిలోని లింగాన్ని తెచ్చి వారి ఒడిలోన ఉంచిన మహనీయుడు బసవేశ్వరుడని, నేడు మనం ఆచరించే యోగాని ఆనాడే ఆయన తన ఇష్టలింగ పూజలో జత చేశారని గుర్తు చేశారు. మాంసాహారాన్ని త్యజించి శాకాహారాన్ని స్వీకరించడం ఇష్టలింగాధరణ, ఇష్టలింగ పూజ. ఇదే బసవేశ్వరుడు సూచించిన భక్తి మార్గమని, సామాజిక వ్యవస్థలో సమానత్వం ఉండాలని మనుషులు మధ్య మతాల మధ్య సామరస్యం ఉండాలని ఆకాంక్షించిన ఆయన కుల మతాల మధ్య భేదాలను తెంచి ధార్మిక రాజకీయ ఆర్థిక హక్కులను కల్పించి నూతన సమసమాజ ఒరవడికి శ్రీకారం చుట్టి నేటి ఈ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ వీరశైవ సంప్రదాయాన్ని మహోజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడు అన్నారు. లింగాయత ధర్మ సృష్టికర్త అయిన మహాత్మా బసవేశ్వరుడు మహా మానవతావాది, సంఘ సంస్కర్త, కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి క్రీ.శ. 12వ శతాబ్దంలోనే పూనుకున్న సాంఘిక విప్లవకారుడు. స్త్రీ పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది బసవేశ్వరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజే బెనహర్, గుండా మనోహర్, ప్రవీణ్ కుమార్ బిసి సంక్షేమ శాఖ అధికారిని ఆర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పదవ తరగతి ఫలితాలలో జడ్.పి.హెచ్.ఎస్ రేవులపల్లి మరియు ఎం పి హెచ్ ఎస్ గార్లపాడు 100% ఫలితాలు సాధించాయి. అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పేర్ 93 శాతం, జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ 75 శాతం, జడ్.పి.హెచ్.ఎస్ మార్లబీడు 87 శాతం, ఎం పి హెచ్ ఎస్ అల్వాల్ పాడ్ 96 శాతం, కేజీబీవీ ధరూర్ 98 శాతం, పదవ తరగతి పరీక్ష ఫలితాలు సాధించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో మండల టాపరుగా 530 మార్కులతో సుహానా సిద్ర జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ మరియు మండల సెకండ్ 521 మార్కులతో నవిత జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ విద్యార్థులు సాధించారు.ఎంజేపీటీబీసీర్స్ రెసిడెన్షియల్ స్కూల్100 శాతం ఫలితాలు సాధించింది. ధరూర్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు కూడా 100% ఫలితాలు సాధించాయి. పదవ తరగతి పరీక్షలు ఉత్తర్నేత సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరికీ మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్ర జనగణనలో కులగణన చేర్చడం హర్షిస్తున్నాం

**-బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కులగణనను చేస్తామని ఈరోజు కేంద్ర మంత్రిమండలిలో నిర్ణయించడాన్ని స్వాగతిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బుధవారం బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సమాజం మొత్తం హర్షిస్తుందని, భవిష్యత్తులో లెక్కలు తేలితే దేశవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ,ఉద్యోగ రంగాలలో బీసీలు కీలకం కాబోతున్నారని భవిష్యత్తులో రాజ్యాధికార దిశగా ఇదొక ముందడుగు అని శ్రీనివాస సాగర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన లో తప్పులు తడకగా మరియు చట్టబద్ధత లేకుండా ఉన్నాయి కాబట్టి భవిష్యత్తులో చిక్కులు వచ్చే అవకాశం చాలా ఎక్కువ కాబట్టి ఈసారి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దేశ వ్యాప్త జనగణన లో కులగణన లెక్కలు సమగ్రంగా మరియు పకడ్బందీగా నిర్వహించి లెక్కలు తేల్చాలని శ్రీనివాస్ సాగర్ అన్నారు.సుదీర్ఘకాలం తర్వాత కేంద్ర ప్రభుత్వం దాదాపు 94 సంవత్సరాల తర్వాత 1931లో నిర్వహించిన జనగణన తర్వాత దేశవ్యాప్త కులగణన చేపట్టడం చారిత్రాత్మకంగా బీసీ సమాజం మొత్తం భావిస్తుందన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు : బిజెపి జిల్లా నాయకులు మేర్వరాజు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని 10 వార్డులలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో పూర్తిగా అవకతవకలు జరిగావని బిజెపి జిల్లా నాయకులు మేర్వరాజు ఆరోపించారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీ లోని ఒకటవ వార్డులో ఇల్లు లేని నిరుపేదల ను గుర్తించుటకు బిజెపి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు ఇండ్లు వస్తావని ఆశలతో ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు అటువంటి వారిని గుర్తించకుండా పట్టణంలోని ఇండ్లు కలిగిన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మేర్వరాజు ఆరోపించారు. వాస్తవమైన నిరుపేదలను గుర్తించి జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలను సమర్పించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. అలాగే పట్టణంలోని తొమ్మిదవ వార్డులో బిజెపి నాయకులు ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించుటకు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్యామ భాస్కర్, రాకేష్ శెట్టి, ఒగ్గు పాండు, భరత్ కుమార్, 9వ వార్డులో బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని ఇతర రాష్ట్రాలకు భూభారతి ఆదర్శంగా నిలుస్తుంది

- భూ సమస్యలతో ఒక్క రైతు కూడా బాధ పడకూడదనే భూ భారతిని తెచ్చాం
- కౌకుంట్ల, అడ్డాకుల, మూసాపేట మూడు మండలాలకు మండల కాంప్లెక్స్ భవనాలు మంజూరు చేస్తాం..
- దేవరకద్ర లేదా కొత్తకోట మండలం లో ఏదో ఒక చోట
- సబ్ రిజిస్టార్ కార్యాలయం ఏర్పాటు చేస్తాం
- రాష్ట్ర గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలో కొత్తగా అమలు చేస్తున్న భూ భారతి చట్టాన్ని దేశంలోని ఏ రాష్ట్రమైన ఆదర్శంగా తీసుకునే విధంగా రూపొందించడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ధరణి 2020 చట్టాన్ని నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య వారి కుటుంబానికి లాభం జరిగేలా దొరలు తెచ్చారని. కానీ తమ ప్రజా ప్రభుత్వం దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని,భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం అని ఆయన పేర్కొన్నారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింత కుంట మండలం అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తి దేవస్థాన సమీపంలో చిన్న చింతకుంట, కౌకుంట్ల మండలాల రైతుల కు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించి కలెక్టర్లు కొత్త చట్టం గురించి రైతులకు చెప్పాలని ఆదేశించడం జరిగిందని, ఈ చివరి రోజు ఈ జిల్లాలో కురుమూర్తి వద్ద సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. నాలుగు పైలెట్ మండలాలలో వచ్చిన భూ సమస్య లను ఎలా పరిష్కరించగలుగుతామో జూన్ 2 తర్వాత మిగతా 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలెట్ చేయబోతున్నామని తెలిపారు. రైతులకి పూర్తి భద్రత కల్పించే విధంగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి మూడున్నర సంవత్సరాలైనా భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. దొర నోటి నుంచి ఏది వస్తే అదే రూల్, రెగ్యులరేషన్ అని మంత్రి విమర్శించారు. కానీ ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. జనవరి 4న చట్టాన్ని ఏర్పాటు చేసి వందరోజులలో విధి విధానాలు తయారుచేసి ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేశామని ఆయన స్పష్టం చేశారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ఆ చట్టం అమలు కు ముందు, తర్వాత రెండు అప్పటి సీఎం కేసీఆర్ సాదా బైనామా ల కోసం ఆన్ లైన్ లో అప్లికేషన్ చేసుకోమని చెబితే రాష్ట్రవ్యాప్తంగా 9.26 లక్షల మంది సాదా బైనామాల పరిష్కారానికి అప్లికేషన్ చేసుకున్న రైతులు తహసిల్దార్ నుంచి కలెక్టర్, హైదరాబాద్ సిసిఎల్ఏ వరకు చెప్పులు అడిగేలా తిరిగిన బక్క చిక్కిన రైతు తన పెళ్ళాం మెడలోని మంగళ సూత్రాన్ని తాకట్టుపెట్టి హైకోర్టు కు వెళ్తే ధరణి లో అసలు సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజనే పెట్ట లేదని కోర్టు పేర్కొందని కానీ తాము తెచ్చిన కొత్త చట్టం లో సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజన్ ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. ధరణి లో రైతు తన సొంత భూమిని అమ్ముకునే వీలు లేకుండేదని, ఇప్పుడా సమస్య ఉండదు అన్నారు. ప్రతీ రైతుకు తన భూమి వివరాలతో కూడిన భుదార్ కార్డు ఇస్తాం అన్నారు. భూమి ఉన్నా మ్యాప్ లేక పోవడంతో సమస్యలు తలెత్తేవని, కానీ ఇప్పుడు సర్వే మ్యాప్ తప్పనిసరి అనే నిబంధన కొత్తచటంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది సర్వేయర్లను నియమించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి మండలానికి 10 మందికి తగ్గకుండా ప్రైవేట్ సర్వేయర్లను పంపిస్తామని, ప్రస్తుతం 362 మంది ప్రభుత్వ సర్వేయర్లు ఉన్నారని ఆయన తెలిపారు. అలాగే మరో వెయ్యి మందిని అపాయింట్మెంట్ చేస్తాం అన్నారు. దొర చెప్పిన మాట వినలేదని వీఆర్ఏలను రోడ్డున పడేశారని, అసలు రెవెన్యూ వ్యవస్థనే లేకుండా చేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను తాము గాడిన పెడతామని, రాష్ట్రంలోని 10,956 రెవెన్యూ గ్రామాలకు గ్రామ రెవెన్యూ అధికారులను పంపిస్తామని, వారు ప్రతి ఏడాది డిసెంబర్ 31న జామా బందీ పద్ధతిలో ఆన్ లైన్ లో ఉన్న పాసుబుక్కు పహానిల ప్రింట్ తీసి, ఆ ఏడాదిలో జరిగిన భూమి అమ్మకాలు కొనుగోలు వివరాలను భద్రంగా పొందుపరుస్తారని మంత్రి వెల్లడించారు. ప్రతి రైతు కు పూర్తి భద్రత, నమ్మకం, విశ్వాసం కలిగే విధంగా మంచి చట్టాన్ని తీసుకువచ్చి అసెంబ్లీలో ప్రవేశపెడితే దొరల బండారం ఎక్కడ బయట పడుతుందో అని కొత్త చట్టాన్ని అడ్డుకునేందుకు అచ్చోసిన ఆంబోత్తులా బిఆర్ ఎస్ నాయకులు ఎలా ప్రవర్తించారో ప్రజలు చూశారని మంత్రి తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన బి ఆర్ ఎస్ సభలో మాజీ ముఖ్యమంత్రి తనకు దుఃఖం వస్తుందని అన్నారని , దుఃఖం మహబూబ్నగర్ జిల్లా నుంచి మిమ్మల్ని ప్రశ్నిస్తున్న కే సి ఆర్ అసలు కేసీఅర్ కు ఎందుకు వస్తుంది ? తమ ప్రభుత్వం నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నందుకా?. లేక మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తున్నందుకా.? 500 గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నందుకా? పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకా?.పేదలకి 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నందుకా? సంవత్సరానికి4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నందుకా? రాజు యువ వికాసం కింద 3 నుంచి 4 వేల మంది నిరుద్యోగులకు ఆర్థిక సాయం చేస్తున్నందుకా ? మీరు 10 సంవత్సరాలలో ఇవ్వని విధంగా తాము 57686 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకా ? మీరు 10 సంవత్సరాలలో 15 వేల కోట్లు రుణమాఫీ చేస్తే, తాము కేవలం 10 నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకా? రైతు భరోసా కింద 12 వేలు ఇస్తున్నందుకా? లేక నీ సీఎం ఉద్యోగాన్ని పీకేశారని దుఃఖం వస్తుందా అని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఒకసారి ఆత్మ పరిశీల చేసుకోవాలని, ధనిక రాష్ట్రాన్ని అప్పులు చేసిపోతే, రాష్ట్ర పరిస్థితి ఆర్థికంగా బాగా లేకపోయినా తల తాకట్టుపెట్టి ప్రజల ముఖంలో సంతోషం చూడాలని ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేసిఆర్ కు దుఃఖం వస్తుందట అని విమర్శించారు. ఇప్పటికైనా విషం కక్కే తాపత్రయాన్ని కెసిఆర్ మానుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. అంతకుముందు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అభ్యర్థన మేరకు మూడు కౌకుంట్ల, అడ్డాకుల, మూసాపేట మండలాలకు మండల కాంప్లెక్స్ భవనాలు మంజూరు చేస్తానని, అలాగే ఒక సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏదో మండలంలో ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ధరణి దరిద్రాన్ని వదిలించుకోవడం కోసం.. భూభారతి చట్టాన్ని రైతుల చుట్టం చేసుకోవడం కోసం వచ్చామని, చట్టాన్ని అమలు చేసి ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత అధికారుల దేనని ఆయన స్పష్టం చేశారు. చాలామంది అధికారులు కూడా రైతు కుటుంబాల నుంచి వచ్చినవారే ఉంటారని, రైతన్నలను ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికలలో తమ ఖమ్మం జిల్లా మాదిరిగానే మంచి ఫలితాలు వచ్చాయని, ఇకపై మళ్లీ ఏ ఎన్నికలు వచ్చినా.. ప్రజా ప్రభుత్వానికి మీరంతా ఇలాగే అండగా నిలబడాలని మంత్రి కోరారు. సదస్సులో దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు రైతు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం భూ భారతి చట్టం ఏప్రిల్ 14న అమల్లోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ధరణి మహమ్మారి వలన సామాన్య ప్రజలు రైతులు తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారని ఆయన అన్నారు. అధికారుల చేతుల్లో పరిష్కారం చేయుటకు అధికారాలు లేనందున సిసిఎల్ఏ హైదరాబాద్ కు పంపాల్సి వచ్చేదని, సిసిఎల్ ఏ వద్ద లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి ,రాష్ట్ర ముఖ్యమంత్రి మేధావులుతో చర్చించి సులభతరంగా భూభారతి అనే మంచి చట్టాన్ని రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. ధరణి చట్టంపై రైతులకు అవగాహన కల్పించలేదని భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో భూభారతి అర్. ఓ .ఆర్ చట్టం అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చిన్న చింత కుంట మండలంలో కౌకుంట్ల మండలాల రైతులకు అవగాహన కలిగించేందుకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణిలో పరిష్కారం కాని సమస్యలకు భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో 80 శాతం రైతులు భూ సమస్యలతో ఫిర్యాదులు అందజేస్తున్నారని ఆమె తెలిపారు ధరణి చట్టంలో అధికారులకు అధికారాలు లేక పరిష్కారం జరగలేదని, రైతులు సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి వచ్చేదని తెలిపారు భూ భారతి చట్టం ద్వారా తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు తహఃసిల్దార్ స్థాయిలో కాకుంటే ఆర్డిఓ, ఆర్డీవో స్థాయిలో పరిష్కారం కాకుంటే కలెక్టర్,కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాకుంటే సిసిఎల్ఏ దగ్గర అప్పిలుకు వెళ్లే విధంగా చట్టం వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.











## యక్షిడెంట్‌లో చనిపోయిన నర్సింగ్ విద్యార్థినీ లకు ఎక్షగ్రేషియా చెల్లించాలి
### సామజిక విప్లవ కారుడు ప్రేమ్ కుమార్



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల్ పట్టణం లో జరిగిన ఘోర ప్రమాథంలో చనిపోయినా నర్సింగ్ విద్యార్థినిలకు 25 లక్షల రూపాయల ఎక్షగ్రేసియ చెల్లించాలని సామజిక విప్లవ కారుడు ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సింగ్ విద్యార్థుల కు సరియైన హాస్టల్ వసతి లేదని. కాలేజీ నుండి రవాణ సౌకర్యం సరిగా లేదని. ఎటువంటి ప్రత్యేక వాహనం లేకుండా విద్యార్థినిలు తీవ్ర ఇబ్బంధులకు గురి అవుతున్నారని. ప్రమాథం లో మరణించిన విద్యార్థుల కుటుబం తీవ్ర విషాదం మిగిలిందని. గాయ పడ్డ విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించి.. చనిపోయిన విద్యార్థినీ ల కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్షగ్రెయిసియా చెల్లించి. వారి కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ ఉద్యోగం ఇవ్వాలని. గాయపడిన విద్యార్థినీ కి ఆర్థిక సహాయం చెయ్యాలని ప్రేమ్ కుమార్ అన్నారు.

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ రవీందర్.



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట పట్టణంలో వేసవికాలంలో దొంగ తనాలు జరగకుండా ప్రజలు తగిన సూచనలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని, అచ్చంపేట బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. వేసవికాలంలో ఇల్ల మెడలపై పడుకోవద్దని, ఇంటి తలుపులను తెరిచి ఉంచరాదని, దూర ప్రయాణాలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు, చుట్టుపక్కల ఉన్న వాళ్లకు సమాచారం ఇచ్చి వెళ్లాలని, విలువైన బంగారం,వెండి నగలను డబ్బును బ్యాంకులో భద్రపరుచుకోవాలని సూచించారు.

## బొడ్రాయి పండుగ సందర్భంగా ప్రజలు సహకరించాలి.



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బొడ్రాయి పండుగ మహోత్సవానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని, నగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ కోరారు ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయరాదని మహిళలతో అనుచితంగా ప్రవర్తించరాదని, ఎవరైనా రోడ్లపై ఇష్టానుసారం వాహనాలను నిలిపిన మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన పరంగా చర్యలు చూసుకుంటామని బుధవారం ఒక ప్రకటన హెచ్చరించారు.

## చిన్నారి పై నుంచి వెళ్లిన కంటైనర్ లారీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఆటో నుండి జారిపడిన చిన్నారి పై నుంచి కంటైనర్ లారీ వెళ్లి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని టై రోడ్డు సమీపంలో జాతీయ రహదారి 167 పై చోటుచేసుకుంది. ఎస్సై నవీద్ తెలిపిన వివరాలిలా మల్లెపల్లి గ్రామానికి చెందిన లోకపల్లి వెంకటమ్మ ఆమె ఇద్దరు కుమార్తెలు లోకపల్లి నందిని, మానస ఏప్రిల్ 28 సోమవారం కర్ణాటక లోని కడెచూర్ గ్రామంలో బంధువుల ఇంట్లో పూజకు వెళ్లి ఏప్రిల్ 30 బుధవారం తిరిగి బస్సులో టైరోడ్ కు వచ్చి అక్కడి నుండి వారి స్వగ్రామానికి వెళ్లడానికి మక్తల్ ప్యాసింజర్ ఆటో ఎక్కి ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో 11 గంటల 45 నిమిషాల సమయంలో లోకపల్లి నందిని (16) ఆటో నుంచి జారి రోడ్డుపై పడటంతో వెనక నుండి కంటైనర్ లారీ డ్రైవర్ అజాగ్రత్త అతివేగంతో నందిని పై నుంచి వెళ్లగా అక్కడికక్కడే మృతి చెందింది.మృతిరాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## అంగన్వాడి హెల్పర్ అంత్యక్రియలకు పదివేల రూపాయలు అందజేత



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డు లో అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న హెల్పర్ చింత లక్ష్మి అనారోగ్యంతో మరణించారు మరణించిన అంగన్వాడి హెల్పర్ చింత లక్ష్మి భౌతిక కాయం కు బుధవారం రోజు నారాయణపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వెంకటమ్మ , సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ పూలమాలవేసి నివాళులర్పించారు. 55 సంవత్సరాలు కూడా నిండని అంగన్వాడి హెల్పర్ చింత లక్ష్మి అనారోగ్యంతో మరణించడం బాధాకరమన్నారు అనంతరం ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ ద్వారా అంత్యక్రియలు ఖర్చు (10,000 ) పదివేల రూపాయలు నగదను వారి కుమారులకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి అనుకోని సంఘటనతో ఆందోళన చెందావొద్దని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. చింతా లక్ష్మి కుటుంబాన్ని సందర్శించిన వారిలో అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, జూనియర్ అసిస్టెంట్ చారి అంగన్వాడి టీచర్లు సుజాత అంబికా, కన్యాకుమా, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూరు స్టేజి దగ్గర బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి చెందగా ముగ్గురు గాయ పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ వైపు వెళు తున్న స్కూటీని తప్పించబోయి వనపర్తి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బ్రేక్ వేసింది దాంతో కారు వెనుక ప్రయాణిస్తున్న లారీ బలంగా కారును ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న శోభారాణి (50)మృతి చెందగా ఎల్లారెడ్డి, విమలమ్మ, కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. అంబులెన్స్ లో క్షత గాత్రులను మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అడ్డాకులలో వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని శివాంజనేయ దేవాలయంలో బుధవారం అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన ప్రజాజ్యోతి రిపోర్టర్ ఆవుల రవికుమార్ గౌడ్, సుజాత దంపతుల కూతురు ఆవుల భార్గవి గోదశివకుమార్ గౌడ్ ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ శాసనసభ్యుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అడ్డాకుల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.

## పిడుగుపడి పాడి ఆవు మృతి

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలో భారీ గాలితో పాటు వర్షం కురిసింది. దాసర్లపల్లి గ్రామానికి కుందేటి హుస్సేన్ చెందిన వ్యవసాయ పొలంలో పిడుగు పడడం వల్ల 60000 విలువ చేసే పాడి ఆవు మృతి చెందింది కుటుంబానికి జీవనాధారమైన ఆవు మృతి చెందడం వల్ల ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు

## వైభవంగా బసవేశ్వరస్వామి జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బసవేశ్వర జయంతి సందర్భమును పురష్కరించుకోని సరాఫ్ బజారులో గల శ్రీ బసవేశ్వర వీరభద్రస్వామి వారి ఆలయములో ఉదయం 7నుండి 9 గంటలవరకు రుద్రాభిషేకము అష్టోత్రము మహా మంగళహారతి, వివేధన, ప్రత్యేక పూజాలతోపాటు 10 గంటలకు పతాకావిష్కరణ, 11: 30 లకు డోలారోహణము, సాయంత్రము 6 గంటలకు శ్రీవారి చిత్రపటముతో కాడేద్దుల జతలలో ఉరేగింపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బసవేశ్వర దేవాలయం వ్యవస్థాపకులు ధర్మకర్త బుస్సయ్య స్వామి, మంజునాథ స్వామి, బాల్ లింగం, జయపూర్ జయప్ప, మంగల్గి సగన్ బసప్ప, ఎలిగర్ శశిధర్, మనీ మోడీ, పవిత్ర, అవికా మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** విశ్వగురు మహత్మా బసవేశ్వర 892వ జయంతి పురస్కరించుకొని బుధవారం మండలంలోని హిందూపూర్ లో ఏర్పాటు చేసిన బసవేశ్వరుని విగ్రహానికి నేరడగం పంచమ సిద్దలింగమహ స్వామి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు, సమానత్వ జ్యోతిగా, సామాజిక న్యాయ గర్జనగా చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిన సామాజిక విప్లవకారుడు, విశ్వగురు, మహా మానవతావాది, సంఘ సంస్కర్త అన్నారు. 12వ శతాబ్దంలో కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా గళమెత్తి, స్త్రీపురుష అసమానతలను తొలగించడానికి తన భోధనల ద్వారా ప్రభావితం చేసిన అభ్యుదయవాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచమ సిద్దలింగ మహాస్వామి, బీఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్, వీర శైవ లింగాయత్ ఉమ్మడి మండల అధ్యక్షులు గురు ప్రసాద్, అమర్ కుమార్ దీక్షిత్,పరత్ రెడ్డి, సోమనాథ్ గౌడ్, మల్లికార్జున్, సిద్ధిరాం రెడ్డి, సంగప్ప గౌడ,బసన్న గౌడ,నాగరాజు,విజయప్ప గౌడ,వీరశైవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** బుధవారం ఉదయం మండల పరిదిలోని దాసర్ దొడ్డి గ్రామ సమీపంలో బాల్య వివాహం చేస్తున్నారు అని చైల్డ్ హెల్ప్ లైన్ 1098. సమాచారం రావడం తో జిల్లా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,చైల్డ్ హెల్ప్ లైన్.ఐసిడిఎస్. పోలీస్ వారు మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామ సమీపంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరికి చేరుకొని అమ్మాయి కుటుంబ సభ్యులకు, అబ్బాయి కుటుంబ సభ్యులకు బాల్య వివాహం నిషేధ చట్టం గురించి అవగాహన కల్పించి మైనర్ బాలికను రెస్క్యూ చేసి నారాయణపేట సి డబ్ల్యూ సి ముందు హాజరుపరచడం జరిగింది సిడబ్ల్యుసి ఆదేశాల మేరకు నారాయణపేట బాలసదనంలో బాలికను ఉంచడం జరిగింది.ఈ రెస్క్యూ లో డిస్టిక్ జైలు ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ విజయ్ కుమార్. చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ విద్య.ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మక పోలీస్ సిబ్బంది మహేష్ పాల్గొనడం జరిగింది.బాల్య వివాహం చేయడం చట్టరిత నేరం కావున జిల్లా లో ఎవరైనా బాల్య వివాహం చేయడానికి ప్రయత్నిస్తే దయచేసి 1098 కి సమాచారం అందించగలరు.

## బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ఐడీఓసీ కార్యాలయం ఆవరణంలో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ మహాత్మా బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ భేదాలు లేని సమసమాజ నిర్మాణం కోసం గళం విప్పి సమానత్వాన్ని ప్రబోధించి సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు.మహిళలకు గౌరవస్థానం ఇవ్వడం, సాధికారత కల్పించడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. శ్రమకు గౌరవం, నీతి, నిష్ఠ,సత్యాన్ని బసవేశ్వరుడు తన జీవిత విధానంగా మార్చుకున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆదర్శాలను అనుసరించి, సమాజంలో మంచి మార్పుకు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఆయన వచనాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు,బిసి సంక్షేమ అధికారి రమేష్ బాబు, ఏఓ నరేందర్, అధికారులు, సంఘం సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం(ఆర్ఎన్ఆర్) క్వింటాకు రూ.2301

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం వరి ధాన్యం(ఆర్ఎన్ఆర్)410 క్వింటాళ్లు వచ్చినట్లు క్వింటాకు గరిష్టంగా రూ.2,301దర లభించగా,కనిష్టంగా క్వింటాకు రూ.2,008 ధర లభించింది.మొక్కజొన్న క్వింటాకు గరిష్టంగా రూ.2,250దర లభించగా,కనిష్టంగా క్వింటాకు రూ.2,240 ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## నేడు చిన్న పిల్లల ఉచిత మెగా వైద్య శిభిరం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ నిత్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే చిన్న పిల్లల ఉచిత మెగా శిభీరాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు పట్టణం లోని నిత్యాహాస్పిటల్ లో 3 రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు చిన్న పిల్లల వైద్యనిపుణురాలు సునిది గందె పర్యవేక్షణలోమెరుగైన చికిత్స తోపాటు ఉచితంగా మందులు పంపిణి చేస్తారని అన్నారు అనంతరం నిత్యా హాస్పిటల్ లో వైద్య శిబిరానికి సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు ఈకార్య క్రమంలో ప్రముఖ జనరల్ ఫిజి షియన్ కార్తీక్ కుమార్ గందె జనార్ధన్ బాలాజీ రవిగౌడ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## "పది"లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

- చౌడూర్ 100శాతం ఉత్తీర్ణత
- మండల వ్యాప్తంగా 92శాతం ఉత్తీర్ణత
- మండల టాపర్ సాయి చరణ్ తేజ

**నవాబుపేట్ మేజర్న్యూస్:** బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు.మండల వ్యాప్తంగా 92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు,చౌడూర్ 100శాతం,యన్మన్ గండ్ల 98.59శాతం, కేజీబీవీ 98శాతం,కొల్లూరు 95.83శాతం, కారుకొండ, పోమాల్ 94శాతం, ఇప్పటూరు 88.46శాతం,నవాబుపేట్ 85శాతం, లింగంపల్లి 84శాతం, కూచూర్ 83శాతం ఉత్తీర్ణత సాధించినట్లు,మండల వ్యాప్తంగా కొల్లూరు పాఠశాల విద్యార్థి సాయి చరణ్ తేజ 579మార్కులతో ప్రథమ స్థానం,యన్మన్ గండ్ల పాఠశాల విద్యార్థి సిద్దు 560మార్కులతో ద్వితీయ స్థానం,నవాబుపేట్ పాఠశాల విద్యార్థి అనూష 540మార్కులకు తృతీయ స్థానం సాధించినట్లు,మండల విద్యాధికారి నాగ్యా నాయక్ తెలిపారు.

# సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, కేజీబీవీల విద్యార్థులు

- పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 13వ స్థానం - 100 పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి స్థానంలో వరుసగా 8 సార్లు నాగర్‌కర్నూల్ జిల్లా



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, కేజీబీవీల విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు 96.83 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ సానం కైవసం చేసుకున్నారు. గత ఏడాది జిల్లా 23వ స్థానంలో నిలువగా, ఈ ఏడాది 10 స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే గత 8 సంవత్సరాలుగా వరుసగా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంటూ నాగర్ కర్నూలు జిల్లా కొనసాగుతూ చరిత్ర సృష్టిస్తుంది. గత ఏడాది 91.57 శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లా ఈ ఏడాది 96.83 శాతం సాధించి రాష్ట్ర స్థాయి లో 13వ స్థానంలో నిలిచింది.

*-100 పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు..* జిల్లాలో 100 పాఠశాలలు పదోతరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాయి. ప్రభుత్వ యాజమాన్య పరిధిలో 60 పాఠశాలలు, ప్రైవేట్ యజమాన్యంలోని 40 విద్యాసంస్థలు ఇందులో ఉన్నాయి. ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి 10,530 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10,196 ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని 20 కేజీబీవీలో 10 కేజీబీవీలు 100% ఉత్తీర్ణత సాధించగా, మరో 10 కేజీబీవీలు 98 శాతానికి పైగా ఉత్తీర్ణత శాతం సాధించాయి. జిల్లాలో 131ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటివరకు 30 కి పైగా పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. ఈ ఏడాదీ బాలికలే పైచేయి సాధించారు. 5230 మంది బాలురు, 5300 మంది బాలికలు కలిపి 10,530 మంది పరీక్షలు రాశారు. బాలురు 5013 (95.85 శాతం) మంది, బాలికలు 5183 (97.79 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 2023-24 విద్యా సంవత్సరంలో మొత్తం 10,507 మంది పరీక్షలు రాయగా 9621 మంది (91.57శాతం) ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలో నిలవడానికి జిల్లా విద్యాశాఖ ప్రణాళికా బద్ధంగా కృషి చేసింది. జిల్లా విద్యాశాఖాధికారి, ఇతర అధికారులు పాఠశాలల పునఃప్రారంభం నుంచి పదో తరగతిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ విద్యా సంవత్సరంలో సెప్టెంబర్ నుంచే ఉదయం, సాయంత్రం పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. హెచ్ఎంలు, సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చేలా పర్యవేక్షణ చేశారు. 100 రోజుల ప్రణాళికను అమలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్యలు చేపట్టారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల నుంచి ఆర్జేడీ స్థాయి వరకు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చారు. డిసెంబర్లో సిలబస్ పూర్తి చేసి, ప్రతి రోజూ రివిజన్ చేపట్టారు. జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ (డీసీఈబీ) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టెస్టులు తయారు చేసి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించారు. పది ఫలితాలపై జిల్లా విద్యాశాఖలో మిఠాయిలు పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు జె శ్రీనివాస్ రెడ్డి, డీఈఓ రమేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకుని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎసి రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ప్రధానోపాధ్యాయులు, తిరుపతయ్య, హనుమంత్ రెడ్డి, లక్ష్మారావు, జి సి డి ఓ శోభారాణి, ఏయంఓ షర్ఫుద్దీన్ టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, వెంకటేశ్వర్ల శెట్టి, పదో తరగతి సెక్షన్ క్లర్క్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

*ఫలితాలు సంతృప్తికరం..* టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలో నాగర్ కర్నూల్ జిల్లా 13వ స్థానంలో నిలిచింది. గతేడాది 23వ స్థానంలో ఉండగా అది 10 స్థానాలు పైకి చేరి 13వ స్థానాన్ని సాధించాం. ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయి. సంతోషంగా ఉంది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ప్రత్యేక తరగతులు, నిత్యం పరీక్షల నిర్వహణతోనే ఈ ఫలితాలు సాధించాం. ఈ విజయంలో భాగస్వాములైన హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు అభినందనలు

*- ఎ.రమేష్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి*

# సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్, గాంధీజీ ఫోటోలతో ర్యాలీగా గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళ్తున్నారని నాయకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు జగన్, బాలు నాయక్, శ్రీధర్ రెడ్డి, రాహుల్, నాని యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, పాండు రంగారెడ్డి, రేష్మ, ఆరిఫ్, శేఖర్, సింహారెడ్డి, సోమ్లానాయక్, శివ, శ్రీకాంత్, నరేష్, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ మండప ప్రారంభోత్సవంలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్న్యూస్:** కేటిదొడ్డి మండలం వెంకటాపురం పాగుంట శ్రీశ్రీ లక్ష్మీ వెంకటస్వామి ఆలయంలో కర్ణాటక భక్తుల సహకారంతో నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పాల్గొని గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు. అంతకుముందు పాగుంట వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామపెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి,మహానంది రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, యుగేందర్ రెడ్డి, పద్మారెడ్డి,మురళి,టిఎన్ఆర్ జగదీష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, పటేల్ శ్రీనివాసులు,నరేష్, రంగస్వామి, కపట్రాల వెంకట్రాములు, ఓబులోనిపల్లి పరుశరాముడు, అయ్యప్ప, లక్ష్మణ్, దడవాయి నర్సింహులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757